ఈనాడు
epaper.eenadu.net

# మెట్రోకు మరో ఐఏఎస్

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్)కు మరో ఐఏఎస్ అధికారిని ప్రభుత్వం కేటాయించింది. జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (జేఎండీ)గా శివేంద్ర ప్రతాప్ బేగంపేటలోని మెట్రోరైలు భవన్‌లో గురువారం బాధ్యతలు చేపట్టారు. 2021 బ్యాచ్‌కు చెందిన ఈ యువ అధికారి మహబూబ్ నగర్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ శుభాకాంక్షలు తెలిపారు. మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే ప్రక్రియను మార్చి 31లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సర్ఫరాజ్ అహ్మద్ హెచ్ఎండీఏ కమిషనర్‌గానూ వ్యవహరిస్తున్నారు. ఆయన మెట్రోకి పూర్తి స్థాయిలో సమయం కేటాయించలేకపోతుండటంతో జేఎండీని నియమించారు.



జేఎండీగా బాధ్యతలు స్వీకరించిన శివేంద్ర ప్రతాప్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎండీ సర్ఫరాజ్ అహ్మద్

Date : 27/02/2026 EditionName : GREATER HYDERABAD PageNo :